క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు

పటాన్‌చెరు టౌన్: వేసవి నేపథ్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపకరిస్తాయని ఎంఎస్‌ఆర్ యువసేన సభ్యుడు శివరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలో ఎంఎస్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఆర్ యువసేన సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, జంగయ్య, మోహన్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

సదాశివపేట(సంగారెడ్డి): పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలకు ప్రతీ సంవత్సరం సరుకులను పంపిణీ చేస్తామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ గీత కార్మిక సంఘం అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారంలోని గౌడ ఫంక్షన్ హాల్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ సీహెచ్ నర్సింహాగౌడ్ ఆయన భార్య శమంతమ్మల వర్ధంతి సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నల్ల జయరాములుగౌడ్, రాము, నవాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం


సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని నిరుపేదలకు నీలం మధు ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు కిషోర్, రవికుమార్‌లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలకు యువసేన ఆధ్వర్యంలో ప్రతినెలా కొన్ని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృథ్వీ, శ్రీకాంత్, విష్ణుయాదవ్, మహేందర్, పటేల్ పాల్గొన్నారు.

పండరీపూర్ పుణ్యక్షేత్రానికి పాదయాత్ర


పాదయాత్రకు ముందు ఆలయంలో పూజలు చేసిన సర్పంచ్ కళావతిపండరి

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని నాగ్వార్, సిరూర్ గ్రామాలకు చెందిన భక్తులు మహారాష్ట్రలోని పండరీపూర్ పుణ్యక్షేత్రానికి బుధవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. నాగ్వార్ గ్రామసర్పంచ్ కళావతి పండరి గ్రామంలోని పాండురంగ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పాదయాత్రగా భక్తులతో కలిసివెళ్లారు. వారంరోజుల్లో పండరీపూర్ పుణ్యక్షేత్రానికి చేరుకుంటామని భక్తులు తెలిపారు. ప్రతి ఏడాది వెళతామని, అందులో భాగంగానే ఈసారి కూడా పాదయాత్రగా బయలుదేరామన్నారు.

దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం


ఆలయంలో పూజలందుకుంటున్న దుర్గామాత

నారాయణఖేడ్: ఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్‌లో ఉగాది సందర్భంగా దుర్గామాత, మత్తడి పోచమ్మ ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బోనాలను ఊరేగించారు. జాతరను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. గురువారం బండ్ల ఊరేగింపు, శుక్రవారం కుస్తీపోటీలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రేపు ఖేడ్‌లో కాంగ్రెస్ సమావేశం

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలో ఈనెల 27న హాథ్‌సేహాథ్ జోడోలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో విజయవంతానికి గాను ఈనెల 24న శుక్రవారం ఉదయం 11 గంటలకు ఖేడ్‌లోని తన నివాస గృహంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సంజీవరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఊరూరా ఉగాది సంబరాలు


సీతారామస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తదితరులు

పటాన్‌చెరు: ఉగాది పర్వదినాన పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయం, చైతన్య నగర్ హనుమాన్ దేవాలయాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

పటాన్‌చెరు టౌన్: శోభాకృత్ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని చైతన్యనగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాశి ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయంలో పంచాంగ శ్రవణం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా మాజీ ప్రధానకార్యదర్శి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాయినగర్‌కాలనీలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.


పంచాంగ శ్రవణంలో గోదావరి అంజిరెడ్డి

డివిజన్లలో...

రామచంద్రాపురం(పటాన్‌చెరు) రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఉగాది పండగను ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, పంచాంగ శ్రావణం నిర్వహించారు. శ్రీనివాస్‌నగర్ కాలనీలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రావణంలో కార్పొరేటర్ పుష్పనగేష్ , మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, కరికే సత్యనారాయణ, మహీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


ఝరాసంగం(జహీరాబాద్): కేతకీలో పంచాంగ పఠన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, తదితరులు


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు


సంగారెడ్డి టౌన్: పచ్చడి పంపిణీ చేస్తున్న హిందూ వాహిని నాయకులు

జహీరాబాద్‌లో...

జహీరాబాద్: పట్టణంలోని ఆదర్శనగర్, పాండురంగ వీధి, హౌసింగ్‌బోర్డు, శాంతినగర్, జాడీమల్కాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు వినిపించిన పంచాంగాన్ని ఆసక్తితో విన్నారు. ఆదర్శనగర్ కాలనీలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వికాస తరంగిణి అధ్యక్షుడు అల్లాడి వీరేశంతో పాటు విఠల్‌రెడ్డి, రాజగోపాల్, నామ రవికిరణ్, అల్లాడి కృష్ణ, ఉమామహేశ్వర్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిందూవాహిని ఆధ్వర్యంలో....

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డిలోని ఐబీ వద్ద హిందూవాహిని ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు జిల్లా సంయోజక్ ప్రమోద్ కుమార్, ప్రశాంత్, విష్ణు, వరుణ్, కిషోర్, సాయికిరణ్, శివానంద్, తరుణ్, కార్తిక్, అవన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో...

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణ పరిధిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం ఆలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించి వివిధ రాశుల ఫలితాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు అపర్ణపాటిల్, గుండురవి, రాజు, నాగరాజ్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్, నల్ల శివలక్ష్మి, వడ్ల మహేశ్వరీ, ఆకుల శివ కుమార్, చౌదరి ప్రకాశ్, విశ్వనాథం, పులిమామిడి రాజు, సతాని లలిత, రాజేశ్వరీ, పిచర్యాగడి రేణుకలతోపాటు పట్టణ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

కేతకిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో వేడుకలను నిర్వహించారు. సాయంత్రం సమయంలో పంచాంగ శ్రవణ పఠన కార్యక్రమం నిర్వహించారు. కేతకీ ఆలయంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పంచాంగం విన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావుపాటిల్, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి నర్సింలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.


జహీరాబాద్: పాండురంగ ఆలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న పండితులు

న్యాల్‌కల్‌లో...

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లోని రామలింగేశ్వర ఆవరణలో బుధవారం రాత్రి వరకు పంచాంగ కార్యక్రమం కొనసాగింది.

పంచాంగం ఆవిష్కరణ

జహీరాబాద్ టౌన్: ఉగాది పర్వదినం సందర్భంగా బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆశించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ అధ్యక్షుడు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి బాలచందర్, సంస్థ నాయకులు శ్రీనివాస్ శాస్త్రి, పరమేశ్వర్, మురళి, శ్రీకాంత్, రాఘవేందర్, కృష్ణరావు, జగదీశ్, నర్మదా దేశ్‌పాండే, మంజుల కుల్‌కర్ణి, రాధ జోషి పాల్గొన్నారు.


సదాశివపేట(సంగారెడ్డి): మార్కండేయ ఆలయంలో పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం

గ్రామ దేవతల ఉత్సవాలు


కొడిపల్లి(నర్సాపూర్): కూకుట్లపల్లిలో ..

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, కూకుట్లపల్లిలో బట్టమ్మదేవితో పాటు గ్రామదేవతల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉగాది పండగ సందర్భంగా అమ్మవారికి భక్తులు బండ్లు, బోనాలను ఊరేగించి, మొక్కులు తీర్చుకున్నారు. కూకుట్లపల్లిలో గుమ్మటాల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి దేవతామూర్తులకు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుజాత కాంతారావ్, కాజిపేట రాజేందర్, నాయకులు రఘువీరారెడ్డి, రామాగౌడ్, బట్టయ్య, వెంకన్న, శ్యాంసుదర్‌రావు, లింగం పాల్గొన్నారు.


చేగుంట(తూప్రాన్): బోనాలు ఊరేగిస్తున్న మహిళలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారికి బుధవారం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, సామూహిక పుణ్యహవచనం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ట్రాక్టర్‌పై మగ్గం ఏర్పాటు చేసి స్వయంగా చేనేతతో తయారు చేసిన చీరతో పాటు మహిళలు అమ్మవారికి బోనాలు ఊరేగించి, సమర్పించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల నర్సింలు, ఉపసర్పంచ్ గిరి, పద్మశాలీ సంఘం నాయకులు సూర్యప్రకాశ్, శ్రీనివాస్, మురళి, సత్యనారాయణ, అశోక్, సత్యం , పెంటయ్య, శ్రవణ్, సిద్ధిరాములు, పెంటయ్య, బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట మధనానంద స్వామి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద స్వామి ఆధ్వర్యంలో నూతన ఏడాది రాశి ఫలాలపై పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. సాయంత్రం గ్రామ దేవతలకు అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను ఊరేగించారు.

26 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

నారాయణఖేడ్: ఖేడ్ శ్రీరామ మందిరంలో ఈనెల 26 నుంచి వచ్చే నెల 4 వరకు శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. 27 నుంచి అఖండ హరినామ సప్తహ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు నిత్యం అన్నప్రసాదం చేస్తామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మునిపల్లి(అందోల్): ప్రతీ గ్రామంలో సీసీరోడ్డు పనులు కొనసాగుతున్నాయని జెడ్పీటీసీ మీనాక్షి సాయి కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. నియోజక అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతమ్మ, వార్డు సభ్యులు అంజయ్యగౌడ్, సురేశ్, జగదీశ్వర్, ఏక్బాల్, మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్యతో పాటు పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణంలో ఎమ్మెల్యే


జోగిపేటలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

జోగిపేట(అందోల్): ఉగాది పండగను పురస్కరించుకొని జోగిపేటలోని శ్రీ జోగినాథ ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొన్నారు. శోభాకృత్ నామ సంవత్సరం పంచాంగాన్ని పట్టణానికి చెందిన వేద పండితులు కృష్ణమూర్తి పంతులు, రమణశర్మ, కృష్ణారావు కులకర్ణి పఠించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రథోత్సవ కమిటీ చైర్మన్ శివశంకర్, సభ్యులు పి.శివశేఖర్, రంగ సురేశ్, హెచ్.రామాగౌడ్, డీబీ నాగభూషణం, వెంకటేశం, ఆలయ అర్చకుడు భద్రప్ప పాల్గొన్నారు.


నారాయణఖేడ్: పచ్చడి పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

అయ్యప్ప దేవాలయంలో పడిపూజ

జోగిపేట(అందోల్): జోగిపేటలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని అయ్యప్ప దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు పడిపూజను నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంతోష్ పంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదములతో పాటు పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నారాయణఖేడ్‌లో...

నారాయణఖేడ్: ఖేడ్‌లోని కల్పనాంజనేయస్వామి, షిర్డీసాయిబాబా ఆలయ, శ్రీరామాలయ ప్రాంగణాల్లో పంచాంగ శ్రవణాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ మలమంచి మోహన్‌జ్యోషి పంచాంగశ్రవణాల్లో భాగంగా వచ్చే ఉగాదివరకు జరగనున్న మంచి చెడులు, రాశీఫలాలను గురించి వివరించారు. ఖేడ్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శడ్రుచులతో కూడిన పచ్చడను పంపిణీ చేశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మునిగాల మాణిక్‌ప్రభు గుప్తా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తి, వీరేశలింగం, ఇతర బాధ్యులు బాదల గామ నగేష్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, డా.చంద్రశేఖర్, భూషణం, శ్రీధర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగం చర్చి ఆవరణలో, కొల్లూర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకుడు శివరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని, మరిన్నీ సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యదర్శి నర్సింలు, ప్రజాప్రతినిధులు, నాయకులు బస్వరాజ్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, సంగమేశ్వర్, రాజు, కిషన్, బాబా, ప్రవీణ్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

సేవలు విస్తృతం చేస్తాం


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సంగ్రాం మహారాజ్

నారాయణఖేడ్: విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వేల్ఫేర్ ట్రస్ట్ ద్వారా సేవలు విస్తృతం చేస్తానని ట్రస్ట్ చైర్మన్, కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని కొండాపూర్ హనుమాన్ ఆలయం ఆవరణలో బుధవారం ట్రస్ట్‌కు సంబంధించి నూతన సంవత్సర కాలెండర్‌ను అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి, ఆలయ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్, హనుమాన్ దీక్షాదారులతో కలిసి ఆవిష్కరించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ, తదితరులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్‌లో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ వినయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్‌ఐ మాట్లాడుతూ.. నీటిని వృథా చేయకుండా ప్రజలు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి, రాచన్న, నరేశ్, రవి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా నల్ల పోచమ్మ జాతర


పెద్దశంకరంపేటలో బండ్లు ఊరేగిస్తున్న గ్రామస్తులు

రామాయంపేట(మెదక్): మండలంలోని అక్కన్నపేట గ్రామంలో బుధవారం నల్లపోచమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయం చుట్టూ బండ్లను ఊరేగించారు.

దుర్గామాత ఆలయంలో..

పెద్దశంకరంపేట(మెదక్): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని దుర్గాభవాని జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. దుర్గమ్మ ఆలయం వద్ద బుధవారం సాయంత్రం ఎడ్లబండ్లను ఊరేగించారు. దుర్గమ్మ ఆలయంతో పాటు కోటమ్మ, గంగమ్మ ఆలయాల చుట్టూ మూడు ప్రదక్షిణలు, అనంతరం పోచమ్మగుడి కొండలరాయడి చుట్టూ బండ్లను ఊరేగించారు. మండల పరిధిలోని బద్దారం, మల్కాపురం, చీలపల్లి, ఉత్తులూరు, శివాయపల్లి, మార్చేపల్లి, జూకర్ గ్రామాల్లో ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.


రామాయంపేట(మెదక్): అక్కన్నపేటలో బండ్లను ఊరేగిస్తున్న దృశ్యం

పాపన్నపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో జాతరలు జరిగాయి. నార్సింగి, మల్లంపేట, కొడుపాక, యూసుఫ్‌పేట, కుర్తివాడ, నామాపూర్, రామతీర్థం తదితర గ్రామాల్లో బండ్లను ఊరేగించారు.

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం ఆలయాల వద్ద వేదపండితులు పంచాంగ పఠనాన్ని చదివి వినిపించారు.